
# సిలువను గూర్చిన మర్మము

భాగం - 2

పాఠము-3



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

నీ వాక్యమే సత్యము. యోహాను 17:17

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 3


# సిలువను గూర్చిన మర్మము

### భాగం - 2

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జెమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిల్ గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

గత తరగతిలో **"సిలువను గూర్చిన మర్మము"** అనే పాఠమును నేర్చుకొన్నాము.



అంతేకాక యోహాను 12: 32వ వాక్యము నందు **"అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని"** యేసుప్రభువు పలికిన మాటలు **సరిసాటియైన క్రయధనమను** సూచించున్నదని మరియు ఆయన దీని కొరకే ఈ లోకమునకు వచ్చి బలియర్పించెననే విషయాలను గూర్చి తెలుసుకొని యున్నాము.,

**మార్కు 10 : 45**

"మనుష్యకుమారుడు <u>అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా</u> తన ప్రాణము ఇచ్చుటకు వచ్చెననెను."

మరియు, ఇచ్చట "అనేకులు" అనే మాట సంపూర్ణ మానవాళికి సూచనగా వున్నదని తెలుసుకొన్నాము. ఈ విషయాన్నే క్రింది వక్యములో చదువుకొని యున్నాము–

ఈ విషయాన్నే క్రింది వక్యములో చదువుకొని యున్నాము–

**1 తిమోతి 2 : 5,6**

**"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తి ఒక్కడే. ఆయన క్రీస్తుయేసు అను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్ను తానే సమర్పించుకొనెను."**

**ఔను, ఈ విమోచన క్రయధనము లేక సరిసాటియైన ధర/విలువ ఒకే నరుడగు - ఆదాముకు ఇవ్వబడినది -అయన ద్వారానే లోకములోని మనుష్యులందరికి మరణ శిక్షా విధి వారసత్వమువల్ల సంక్రమించెను !!**

**1 కొరింథీ 15 : 21, 22**

**"మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తు నందు అందరు బ్రదికింపబడుచున్నారు."**

ఔను, గత తరగతిలో యేసుప్రభువు ఇచ్చిన **విమోచన క్రయధనమును** గూర్చి వివరముగా ధ్యానించుకొన్నాము. నేడు దానివలన కలిగే ఫలము (లేదా) **క్రయధనము నెరవేర్చే కార్యమును** గూర్చి ధ్యానించనున్నాము.

ఔను,ఆదామను ఒకని ద్వారా మనుష్యులందరు మరణతీర్పుకు పాత్రులైరి, అయితే **"కడపటి/రెండవ ఆదామగు యేసుక్రీస్తు (రెండవ పరిపూర్ణ నరుడు)"** ఇచ్చిన బలియాగము నిమిత్తముగా –

మరణశాపము నుండి మానవ జాతి అంతయు విముక్తి పొంది మరియు ఇప్పుడు జీవముతో ఉండుటకు హక్కు పొంది యున్నారు. కాబట్టి

**"క్రీస్తు నందు అందరు బ్రదికింపబడుచున్నారు."**

**ఇదే ఒకదానికొకటి అనే నియమము !**

ఈ నియమము లేక సిద్ధాంతము ఎలా నెరవేరుచున్నదో, క్రింది వాక్యము తెలుసుకొందాం.

**హెబ్రీయులకు 7 : 9, 10**

**"అంతేకాక ఒక విధమున చెప్పినయెడల దశమాంశములను పుచ్చుకొను లేవియు అబ్రాహాము ద్వారా దశమాంశములను ఇచ్చెను. ఏలాగనగా మెల్కీసెదెకు అతని (పితరుని) కలిసికొనినప్పుడు లేవి తన పితరుని గర్భములో ఉండెను. "**

## ఈ వాక్యము యొక్క భావమేమి ?



యాకోబు యొక్క 12 కుమారులలో **లేవి ఒక్కడు**...యాకోబు ఇస్సాకు కుమారుడు,...ఇస్సాకు అబ్రాహామునకు కుమారుడగును.

**కావున లేవి అబ్రాహాము యొక్క మునిమనుమడు (Great Grandson) !**

ఒక్కరీతిగా చెప్పాలంటే **లేవి విశేషమైనవాడే** ! ఇతడు **ప్రత్యక్షగుడారములో దేవుని పరిచర్య** చేయుటకు దేవుని సేవకులుగా ఏర్పరచబడిన లేవీయులకు పితరుడు.

**దేవుడు ఈ లేవి గోత్రమునకు <u>దేశములో ఎలాంటి స్వాస్థ్యమును ఇవ్వలేదు.</u>**

కావున వీరు తమ జీవనోపాధి కోసం మిగిలిన **11 గోత్రముల** వారి నుండి **దశమభాగమును లేదా 1/10వ** భాగమును పొందుకొనెదరు.

అంటే, **వీరెవరికి** దశమభాగము ఇవ్వరు, బదులుగా **పుచ్చుకొనెదరు.**

అయితే అపో. పౌలు ఇక్కడ మెల్కీసెదెకు రాజునకు అబ్రాహాము **దశమభాగము** చెల్లించినపుడు అప్పటికి పుట్టనివాడైన లేవియు, **అబ్రాహాము గర్భములో** **వున్నప్పుడే, అతని ద్వారా దశమాంశము (పదియవ వంతు) చెల్లించెనని చెప్పుచున్నాడు.**

## ఇదే, ఒకదానికొకటి అనే నియమము !

అలాగే, **మానవాళి యావత్తును ఆదాము నందు** పాపమునకు లోనైనందున మరణశిక్షకు పాత్రులైరి, మనుష్యులందరు పుట్టుటకు ముందే ఏదేనులో ఆదాము పాపము చేసినపుడు **"వారు ఆదాము గర్భమందు వున్నందున"** పాపమునకు లోన్కె మరణశిక్షకు పాత్రులైరి, ఆదాము పై వచ్చిన మరణ శిక్షా విధి మరియు అతని నుండి లోకములోని మనుష్యులందరికి ఆ మరణ శిక్షా విధి వారసత్వమువల్ల సంక్రమించెను. అయితే ఇప్పుడు **ఆదామునకు విమోచన క్రయధనము చెల్లించబడినందున...ఆదాముతో పాటు మానవాళి యావత్తును మరణశిక్ష నుండి విమోచింపబడి యున్నారు.**

ఇది **మానవులందరి కొరకు గొప్పదైన దేవుని** ప్రణాళిక, దీనిని గూర్చి క్రింది వాక్యం చదివి తెలుసుకొనెదము-

### రోమా 8 : 20,21

**"ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణగలదై స్వేచ్ఛగా కాక దానిని లోపరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను."**

## ఈ వాక్యము యొక్క భావమేమి ?

ఈ వాక్యములోని భషా ప్రయోగము కొద్దిగా కఠినమైనవిగా వున్నవి, కావున మరల ఆ వాక్యమును చదివి అర్థం చేసుకొవడనికి ప్రయత్నిదాం-

### రోమా 8 : 21

**"ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణగలదై స్వేచ్ఛగా కాక దానిని లోపరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను."**

ఔను, ఇక్కడ **"సృష్టి"** అనే మాట **మానవ వంశస్థులందరికి** వర్తిస్తుంది.

మరియు ఈ సృష్టి **"వ్యర్థపరచబడెను"** అంటే ఈ మానవాళి **పాపము (లేదా) మరణమును స్వతంత్రించుకొనే స్థితిలో** వుండుటను సూచిస్తున్నది.

ఇది **"స్వేచ్ఛగా కాక"** అనగా... ఒక్కొక్క **వ్యక్తి తన వ్యక్తిగత** ఎంపిక, కోర్కెకు లేక ఇష్టాయిష్టాలకు అవకాశం ఇవ్వబడలేదు.

**"ఆయనపై"** నిరీక్షణ ఉన్నందున ఇది చేయబడినది, ఇది దేవుడిని మరియు ఆయన ప్రణాళికను సూచించుచున్నది.

ఇది ఆదాము మూలముగా **అందరు మరణించే కాలక్రమమునకు వర్తిస్తుంది.**

**కొందరు - దేవుడు ఇలా చేయుట సరేనా ? అని ప్రశ్నించవచ్చు.**

వాస్తవానికి ఈ కార్యము తరచుగా చేస్తుంటాం. ఉదాహరణకు తల్లిదండ్రులు వారి పిల్లలు పుట్టుటకు **ముందే** వారి సలహాలు, అభిప్రాయాలు తెలుసుకొనకయే వారి భవిష్యత్తును గూర్చి ముందుగానే ప్రణాళిక వేస్తూ, తీర్మానిస్తుంటారు..వారిని ఏ **పాఠశాలలో** చేర్చాలి ? ఎలాంటి **శిక్షణ** ఇవ్వాలి మొదలగు తీర్మానము చేస్తుంటారు!!

ఇదంతయు పిల్లల భవిష్యత్తు నిమిత్తము తల్లిదండ్రులు మంచి ఉదేశముతోనే తీర్మానిస్తున్నారు.

అలాగే దేవుడు **సృష్టి యావత్తుకు జనకుడు** గనుక తమ పిల్లలైన మానవాళి కోసం దేవుడు ఒక ఏర్పాటు చేసియున్నాడు. క్రింది వాక్యము ద్వారా మనము తెలుసుకోగలము.

**ఎఫెసీయులకు 3 : 14, 15**

**"ఈ హేతువుచేత పరలోకమందును, భూమిమీదను వున్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రియెదుట నేను మోకాళ్లూని..."**

ఔను, దేవుడు తన మానవ కుమారుల కోసం **ఒక చక్కని ప్రణాళిక** వేసియున్నాడు.

ఆ ప్రణాళికను గూర్చి క్రింది వాక్యము ద్వారా మనము తెలుసుకొనగలము.

## రోమా 8 : 21

"ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను నిరీక్షణగలదై స్వేచ్ఛగా కాక దానిని లోపరచిన వాని మూలముగా వ్యర్థపరచబడెను."

ఔను, ఈ **విమోచన** యేసుక్రీస్తు సిలువ మీద చేసిన బలియాగమగు **విమోచన క్రయధనము** ద్వారా లభించెను.

**దేవుడు మనుష్యులందరి పాపము మరియు మరణస్థితి కొరకు ఇటువంటి రక్షణను తెచ్చెను.**

**ఇది ఎలా విషయాన్ని నేరవేర్చబడును?**

క్రింది వాక్యము చదివి తెలుసుకొందాం.

## 1 తిమోతి 2 : 3,4

"ఇది మంచిదియు మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూలమైనదియునై యున్నది. ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు."



ఔను, ఇదే మనుష్యులందరి విషయమై దేవుని యిచ్ఛ లేక చిత్తము.


**దీనికర్థమేమి?**

సాధారణముగా **"మనుష్యులందరు రక్షణ పొందుట"** అనే మాటను **"పరలోకమునకు ఎత్తబడుదురు"** అని తలంచుచున్నారు.

అలా ఎత్తబడినపుడు, **దేవుడు అందరిని** వారున్న శరీరమందే పరలోకమునకు ఎత్తుకొందురు అనే పొరబాటు భావన కలుగును.

**ఈ వాక్యమునకు వేరొక అర్థము ఉండాలి !**

సాధారణముగా రక్షణను గూర్చిన అభిప్రాయమేమనగా,

**మొదటిగా** ఒకరు సత్యమును గూర్చిన జ్ఞానము పొందుకొని

**తర్వాత** "రక్షణ పొందవలెననుట".

## కాని ఈ అభిప్రాయము ఇక్కడ తలక్రిందుగా వున్నదే ! ఎందుకు ?

దేవుని చిత్తము ఏమనగా

**మొదటిగా, "మనుష్యులందరు రక్షింపబడవలెననునదె."**

**దీనికి అర్థమేమి ?**

ప్రస్తుతం మనుష్యులందరి యొక్క **స్థితిని** సూచిస్తున్నది !


అనగా, వారు **మరణశిక్షకు** పాత్రులుగా వున్నారు !

చదువుచున్న ప్రకారము విమోచన **క్రయధనము ద్వారా మనుష్యులందరు** "బ్రదికింపబడుచున్నారు".

**అపొ. కా 24 : 15**

**"నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని వీరు నిరీక్షించుచున్నట్టు నేనుకూడ దేవుని యందు నిరీక్షించుచున్నాను."**

ఔను, ఇది **మృతులందరు పునరుత్థానులుగా** లేచి వచ్చుటను గూర్చిన **మహా సత్యము** !



## "పునరుత్థానము" అనగా నేమి ?

ఇది ఇతర **మతస్థులకు తెలియని** బైబిలు నందు మాత్రము చెప్పబడుచున్న బోధ లేదా సిద్ధాంతము.

అదే సమయములో ఇతర మతములో–

తల్లిగర్భము నుండి **పునర్జన్మ** ద్వారా మరణమునకు తర్వాత కలిగే **జీవితమును గూర్చిన మరొక్క అవకాశమును** హిందూమతము మరియు బౌద్ధమతములో బోధిస్తున్నది.

'లేదా ఆత్మస్థితి యగు **"పరదైసు"** జీవితమును గూర్చియు ఇస్లామీయులు మరియు క్రైస్తవులు కూడా నమ్ముచున్నారు.

అయితే క్రైస్తవ బైబిలు నందున్న బోధింపబడుచున్న **పునరుత్థానము చాలా వ్యత్యసముగా** నున్నది.

కాని, ఇది **దేవుడు తన మహా దివ్యశక్తిని** ప్రయోగించి, నాశనమునకు లోనై **మరణించిన** మరియు **ఉనికిలో కూడా లేని** లోకమును ఎలా తిరిగి **జీవముగల పూర్వస్థితిలోనికి** తెచ్చు విషయాన్ని బోధిస్తున్నాడు.

దేవుని శక్తి మనుష్యుల మృతతుల్య స్థితి నుండి శరీరమును మరియు మానసిక స్థితిని **పూర్తిగా తిరిగి పూర్వస్థితికి తెచ్చును**

## ఇది నమ్మశక్యము కాని మహత్కార్యము (అద్భుతము) !

**వృద్ధులు** తాము మరణించే సమయమున వుండిన వృద్ధాప్య స్థితిలోనే పునరుత్థానులుగా లేచెదరు.





**యువకులు** తాము మరణించే సమయమున వుండిన యౌవనదశలోనే పునరుత్థానులుగా లేచెదరు.



**పిల్లలు, శిశువులు** తాము **మరణించే సమయమున వుండిన బాల్యస్థితిలోనే** పునరుత్థానులుగా లేచెదరు.



ఇక్కడ పునరుత్థానము అనే మాట **“అనస్టసిస్(anastasis)”** అనే గ్రీకు పదము **(స్ట్రాంగ్ నిఘంటువు –386)** నుండి వచ్చినది. ఈ మాటకు **“జీవముతో తిరిగి లేచుట”** లేక **“మరల లేచి నిలబడుట”** అని అర్థము.

➡ ఇలా, "పునరుత్థానము" మరణస్థితిలో నుండి జీవములోకి తిరిగే గొప్ప అద్భుతముగా ఎంచబడుటయే కాక, మరణస్థితిలో నుండి **మేల్కొని** ఆదాము నందు పోగొట్టుకొనిన **పరిపూర్ణ స్థితిని మరల పొందుకొనుటకు** సూచనగా వున్నది.

➡ ఇలాగున పునరుత్థానము **"మరణస్థితిలో నుండి మేల్కొనే" క్రియకు** ఆరంభముగా వున్నది.

**ఇలా, "పునరుత్థానము" మరణస్థితిలో నుండి జీవములోకి తిరిగే గొప్ప అద్భుతముగా ఎంచబడుటయే కాక, మరణస్థితిలో నుండి మేల్కొని ఆదాము నందు పోగొట్టుకొనిన పరిపూర్ణ స్థితిని మరింత క్రమముగా మరల పొందుకొనుటకు సూచనగా వున్నది.**

ఇలాగున అందరూ మరణము నుండి లేపబడెదరు, ఈ విషయాన్ని యేసుప్రభువు కూడా క్రింది వాక్యము ద్వారా తేటగా బోధిస్తున్నారు.

**యోహాను 5 : 26**

**"దీనికి ఆశ్చర్యపడకుడి, ఒక కాలము వచ్చుచున్నది ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని... వచ్చెదరు."**

వాస్తవానికి ఇది అందరిచే నమ్మశక్యము కాని **ఆశ్చర్యక్రియయే.**

ఇది "మృతులు మేల్కొనే" గొప్ప దినమును గూర్చి మాటలాడుచున్నది.

➡ ఈ దినము ఎలాగున **"ఆదాములో అందరు మరణించే"** కాలముగా వున్నదో

➡ ఆ దినమున **"క్రీస్తునందు అందరు బ్రదికెదరు" అనే వాక్యము నెరవేరుకాలముగా** వుండును.

ఇది **క్రొత్త నిబంధనలో** మాత్రమే ఉన్న, బోధించబడే సత్యము కాదు, **పాత నిబంధనలోను** ఈ విషయము ప్రస్తావించబడుచున్నది.

### యెషయా 26: 19

“మృతులైన నీవారు బ్రదుకుదురు, నావారు సజీవులగుదురు, మంటిలో పడియున్నవారలారా, మేల్కొని ఉత్సహించుడి, నీ మంచు ప్రకాశమానమైన మంచు భూమి తనలోని ప్రేతలను సజీవులనుగా చేయును.”

ఔను, **మృతులైన** వారు భూమియొక్క **“ధూళిలో” నుండి లేచెదరు.**

### దానియేలు 12 : 2

“మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేల్కొనెదరు...”

**ఔను, ఇక్కడ చాలా తేటగా వ్రాయబడియున్నది !**

**దేవుడు చిత్తము మనుష్యులందరిని వారి మరణపు స్థితిలో నుండి “రక్షించును” !**

**ఇలాగున, దేవుని చిత్తము మరణ స్థితిలో నుండి పునరుత్థానము ద్వారా మనుష్యులందరును రక్షణ పొంది యుండుట అగును.**

దేవుని చిత్తము యొక్క **మరుసటి** క్రియ ఏది? దానిని గురించి క్రింది వాక్యములో చదువుదాం–

### 1 తిమోతి 2 : 4

“ఆయన మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు.”

ఇది దేవుని **రక్షణ** ప్రణాళిక యొక్క **రెండవ మెట్టు.**

పాపమున మరణించిన మానవవంశము **ఆ స్థితి నుండి లేపబడి జీవమునకు** నడిపించబడెదరు.

**తర్వాత పాపము నుండి విమోచింపబడెదరు.**

### ఇదెలా సాధ్యం?

**దీనికి జవాబును** క్రింది వాక్యంలో తెలుసుకుందాం

### యోహాను 17 : 17

“సత్యమందు వారిని ప్రతిష్ఠచేయుము, నీ వాక్యమే సత్యము”

ఇలాగున, పాపపు స్థితి మరియు గుణము నుండి **"పరిశుద్ధపరచబడుట (ప్రతిష్ఠింపబడుట)"** సత్యము ద్వారానే జరుగను.

**దేవుని వాక్యమందున్న జ్ఞానము... సత్యము పాప మార్గము నుండి పవిత్ర పరచును,... ఆ సత్యమునకు లోబడుట ద్వారానే ఇది సాధ్యము.**

**ఉదా//** చెడ్డమాటలు, స్వార్థము, నయవంచన, అబద్ధాలాడుట... ఇంకా కొన్ని.

అయితే మరణము నుండి లేచినవారు **"సత్యము యొక్క జ్ఞానమును"** మేలుకొలుపునప్పుడు అది **లోకమంతయు కప్పును.**

**ఇదెలా సాధ్యము?**

దీనికి జవాబును క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం-

**హబక్కూకు 2 : 14**

"ఏలయనగా సముద్రము జలముతో నిండియున్నట్టు భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చి జ్ఞానముతో నిండియుండును."



ఔను, దేవుని మాటలగు **బైబిల్** జ్ఞానముతో సమస్త మానవాళి లేదా లోకము నిండియుండును,

క్రింది వాక్యము ద్వారా ఆ విషయాన్ని **దృఢపరచవచ్చును.**

**యెషయా 11 : 9**

**"సముద్రము జలముతో నిండియున్నట్లు లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును."**

ఇదెలా సాధ్యమని మీరడుగవచ్చు?

ఇది నెరవేరుటకు ఆస్కారము **మన కన్నుల యెదుటనే వున్నది!**

**మీరు చూస్తున్నారు కదా !**

నేడు **సమాచార మరియు విజ్ఞానము** ప్రతి ఇంటిలోనికి, అతివేగంగా రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్, వి.సి.డి, డి.వి.డి. మొదలగు వాటి ద్వారా తీసుకొని వెళ్లబడుచున్నది.

పుస్తకమునకు బదులుగా దృశ్య - ధ్వని పరికరముల ద్వారా సమాచరము ప్రదర్శించబడుచున్నది.

ఈ సాంకేతిక పరిజ్ఞానము గత 70-80 సం// కాలములోనే పొందియున్నాము. ఇది **ఆశీర్వాద కాలమునకు** బహు సమీపమందున్నామనే విషయాన్ని గుర్తుచేస్తున్నది.

వాస్తవానికి ఈ విశాల ప్రపంచములో పై తెలిపిన వాక్యము యొక్క **నెరవేర్పు మన కన్నుల యెదుటనే స్పష్టముగా కనబడుచున్నది.**

ఇదెలాగు అనగా ఒక ఉదయ కాలమున నిద్ర లేవగానే మన ఇంటి **వెలుపల** కేమెరా, లైటింగ్ (దీపాలంకరణ), జనరేటరు వాహనము వుండి, దగ్గరలో ఎవరు కనిపించకుంటే ఆలాంటి పరిస్థితిలో

ఒకరు ఏమని భావిస్తారు ?

త్వరలో ఇక్కడ ఏదో **షూటింగ్** జరుగనున్నదని అనుకుంటారు.

వారు చూస్తున్న ఆ వస్తువు అలాంటివాటికి **నిదర్శనాలు.**

అలాగే **నేడు** ఇంతగా **సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి** పొందుట, అతి తక్కువ సమయములోనే **దూర ప్రాంతాలకు** కూడా సమాచారము చేరవేయుట చూచినపుడు !

ఔను, కాలము సమీపించి యున్నది !, కాని ఎప్పుడు-

**"సముద్రము జలముతో నిండియున్నట్టు లోకము యెహోవాను గూర్చిన జ్ఞానముతో నిండియుండును అనే కాలము సమీపమందున్నది అని తోచును."**

ఇలాంటి ఆ కృపా కాలమును గూర్చి క్రింది వాక్యమున చదువుకొందాం

**యిర్మీయా 31 : 34**

**."నేను వారికి దేవుడనై యుందును, వారు నాకు జనులగుదురు వారు మరి ఎన్నడును - యెహోవాను గూర్చి బోధనొందుదము అని తమ పొరుగువారికిగాని తమ సహోదరులకు గాని ఉపదేశము చేయరు. నేను వారి దోషములను క్షమించి వారి పాపమును ఇకనెన్నడును జ్ఞాపకము చేసుకొనను గనుక అల్పులేమి ఘనులేమి అందరును నన్నెరుగుదురు ఇదే యెహోవా వాక్కు."**

**ఔను, ఇలాగున అందరును సత్యమును గూర్చిన జ్ఞానము పొందుకొని తర్వాత తమ పాపము నుండి పరిశుద్ధపరచబడు అవకాశమును పొందుకొనెదరు.**

కొందరు ఇలా ప్రశ్నించవచ్చు-

మృతులు, సజీవుల కొరకైన **నివాస స్థలము** ఎక్కడా?

ఇది మంచి ప్రశ్న కూడా!

ఆదియందు దేవుడు ఏదేనులో ఇచ్చిన ఆజ్ఞను జ్ఞాపకము చేసుకొందాం.

**ఆదికాండము 1 : 28**

**"దేవుడు వారిని ఆశీర్వదించెను ఎట్లనగా మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి ..."**

**"భూమిని నిండించుడి"** అనునదే దేవుని ఆజ్ఞ **కాని పరిమితికి మించి నింపుట కాదు.**

**ఉదాహరణకు :** ఒక సినిమా థియేటరులో టికెట్లు ఇచ్చువానికి థియేటరు లోపల **ఎంతమంది పట్టగలరని బాగా తెలుసు.** ఆ పరిమితి మించినపుడు **హౌస్‌ఫుల్** బోర్డు పెట్టును. ఆలాగే సర్వశక్తిమంతుడగు దేవుడు నిర్ణీత సంఖ్య **పెరిగినపుడు మనుష్యుల సంతతి పెరగకుండునట్లు అడ్డుకొనగలడు** కదా !

**ఆలాగే పెట్రోలు నింపువాడు ఆ వాహనమునకు తగినంత పెట్రోలు నింపునే కాని క్రింద అదనముగా జారవిడువడు.**

పరిపూర్ణత లేని మనుష్యుడే ఇంతగా గణించగలిగినపుడు మన పరిశుద్ధ , **పరలోక తండ్రి** మరెంతగా చక్కగా పరిగణించగలడు.

ఇలాగుననే, ఆదాము కుటుంబము యొక్క **జనసంఖ్యను** అంచనావేసినపుడు...

**నేటి ప్రపంచ జనాభా సంఖ్య – ఇంచుమించు 600 కోట్ల మంది – 6 BILLION ( 6,000,000,000 )**

**క్రీ.శ, 1840వ సం// ప్రపంచ జనసంఖ్య – 100 కోట్ల** మంది ముందెన్నడు ఇంత జనసంఖ్య అందలేదు కాని అప్పుడు అది తరుగుచుండెను.

కావున ఇంతవరకు **ఆదాము కుటుంబము** యొక్క పూర్తి **జనాభా సంఖ్య ఇంచుమించు 2500-3000 కోట్ల** మంది ఉండవచ్చును.

ఈ **లెక్కను రెట్టింపు** చేసి **భారత భూవైశ్యాలముతో** పోల్చి లెక్కించినపుడు, అందరూ భారతదేశమునకే సరిపోదురు అని గ్రహించవచ్చును.

భారత భూవైశ్యాలముతో పోల్చి లెక్కించినపుడు !



భారత భూవైశల్యము = 24 లక్షల చ.కి.మీ.

1 చ.కి.మీ = 10,00,000 చ.మీ ( 1000×1000)

1 చ.మీ. = 9 చ..మీ అడుగు or 3'x3'

కావున భారత వైశ్యాలము(చ.మీ) = 24,00,000 x 10,00,000

= 2,400,000,000,000(2.4 ట్రిలియన్ చ.మీ) 40 చ.మీ.

అలాగైతే ఒక్కొక్కరు పొందే స్థల కొలత ..

$$= \frac{2,400,000,000,000}{60,000,000,000}$$

= 40 చ.మీ. లేక
or (8 మీ) 24 x 5 అడుగులు
ఒక వ్యక్తికి



ఈ ప్రజలందరికి సరిపోయే మొత్తం అంత పెద్ద ప్రపంచం ఉన్నది, ఈ భుమి పై ఇప్పుడున్న కొండలు, చెరువులు అడవులు మొ// అందమైన ప్రదేశాలను నివాసమేర్పరచుకొని పూరించడానికి దేవుడు ముందుగానే ప్రణళిక రుపొందించేను.

**నిజాముగా వాస్తవానికి మనుష్యులలో మరణించినవారు పునరుత్థానులుగా లేచుట సాధ్యమైనందున, దేవుడు వాటికి అనుగుణంగా ప్రణాళిక వేసియున్నాడు.**

ఇప్పుడు సాధారణముగా అందరిచే పొరబాటుగా అర్థము చేసుకొనబడు మరొక వాక్యమును మనము చూద్దాం.

**యోహాను 5 : 29**

**"మేలుచేసినవారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు."**

ఇక్కడ వ్రాయబడినట్లు కీడుచేసి మరణించిన మనుష్యులకు పునరుత్థానము శిక్ష (తీర్పు) కొరకా ఏర్పడియున్నది.

**అలాగైతే, యేసుక్రీస్తు మరణము దీన పరిస్థితిలో ఉన్న లోకమునకు ఎలాంటి నిరీక్షణ ఇవ్వలేదా ?**

**ఇది నిజమేనా ?**

ఈ అంశముపై క్రింది వాక్యమును చదువుకొందాం.

**యోహాను 5 : 17**

**"లోకము తన కుమారుని ద్వారా రక్షణపొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకమునకు పంపలేదు."**

**పై వాక్యమును గమనించారా !**

మానవాళి యావత్తు **ఇదివరకే మరణశిక్షకు లోనైయున్నది.** ఆ శాపము నుండి మానవాళిని **రక్షించుట** కొరకే దేవుడు తన అద్వితీయ కుమారుని లోకమునకు పంపెను, ఇదివరకే శిక్షింపబడిన లోకమును **ఇంకను శిక్షించుటకు రాలేదు.**



**కాబట్టి వేదనయు, దుఖముతో కూడిన మరణశిక్షయే మానవాళికి విధింపబడిన శిక్షయగును.**

ఈ వాక్య సూచనను తీసుకొని మరల **యోహాను 5: 29** వాక్యమును పరిశీలిస్తే. ఈ వాక్యములో చెప్పబడిన తీర్పు అనే పదముకు గ్రీకు భాషలో క్రైసిస్ (KRISIS) అనే పదము వున్నది. క్రైసిస్ అనే మాటకు అర్ధము –

**"న్యాయతీర్పు లేదా క్లిష్టమైన పరిస్థితి"**

**ఉదాహరణకు :** ఆస్పత్రిలో అత్యవసర చికిత్స విభాగములో అనుమతించబడిన రోగి బ్రతుకుట లేదా మరణించుట అనే క్లిష్టమైన స్థితి (KRISIS) పొందవలసియుండును.

ఇలాగే ఈ మరణశాసనమును పొందుకొని మరణించిన వ్యక్తి క్లిష్ట పరిస్థితులో పునరుత్థానుడుగా లేవవలసియుండును.
అనగా వారు విమర్శకు పునరుత్థానులుగా లేచెదరు, కీడుచేసినవారు **న్యాయతీర్పుకోసం లేచెదరు.**

**ఔను, ఇదే పాపపు చేసిన లోకము “క్లిష్టమైన పునరుత్థానమునకు లేదాన్యాయతీర్పుకు” నిలిచి వుండును.**
**అదియే ఈ లోకపు న్యాయతీర్పు దినము!!**

ఈ **న్యాయతీర్పు దినమును** గూర్చి క్రింది వాక్యము ద్వారా తెలుసుకొనవచ్చును.

**అపొ.కా 17 : 31**

**“ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును నిర్ణయించియున్నాడు.”**

ఔను, **న్యాయతీర్పు కోసం ఒక దినము** నిర్ణయించియున్నాడు, దానికి నియమించబడిన **న్యాయాధిపతి**

**మన ప్రభువైన యేసు ప్రభువు**

ఆ దినమున భూలోక మనుష్యుల **విమోచన** కోసం తన ప్రాణమును **బలియాగముగా** అర్పించిన మన ప్రభువైన యేసుక్రీస్తు ఆ దినమున న్యాయాధిపతిగా వుండును.



**ఆ న్యాయతీర్పు దినపు కాల పరిమితి ఎంత? అది 24గంటలు గల దినమా ?**

ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకుందాం-

## 2 పేతురు 3 : 8

**"ఒక సంగతి మరచిపోకుడి, ఏలయనగా ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరముల వలెను వున్నది."**

ఔను, ప్రభువైన యేసుక్రీస్తు దృష్టికి ఒక దినమంటే 24 గంటలు కాదు గాని 1000 సంవత్సరముగా వున్నది.


**కావున న్యాయతీర్పు దినము = వెయ్యేండ్లు అని రుజువగుచున్నది.**

**(మనము ఈ కార్యమును గూర్చి మరుసటి పాఠములో ధ్యానించుకొందాం)**

కొందరు ఈ **న్యాయతీర్పు దినము ఎలా వుంటుంది** అని కూడా ప్రశ్నించవచ్చును ? వాక్యమును చదివి చూశామంటే-

## దానియేలు 12 : 2

**"మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు. కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొనెదరు."**



## ఈ వాక్యభావమేమి ?

ఇక్కడ <u>**నిత్యము**</u> అనే పదము తప్పుగా తర్జుమా చేయబడియున్నది. దీనికి వాడబడిన హెబ్రీ పదము ఓలాము (**OLAM**).

**ఓలాము అనగా యుగము** అని అర్థము.

కావున ఇదొక **కాలవ్యవధిని** సూచిస్తున్నది కాని **నిత్యమైన కాలము కాదు.**

<u>**నిందపాలగుటకు**</u> అనగా మనుష్యులు చేసిన **పాపము, దోషము, మోసపూరితకార్యముగా** గుర్తింపబడుచున్నది, అప్పుడు అది **పుర్తిగా తెలుకోబడుతాయి.**

ఈ విషయమును మరిన్ని వాక్యములను చదువుదాం-

## లూకా 12 : 2,3 / ప్రసంగి 12 : 14

"మరుగైనదేదియు బయలుపరచబడకలేదు, రహస్యమైనదేదియు తెలియబడక పోదు, అందుచేత మీరు చీకటిలో మాటలాడుకొనుట వెలుగులో వినబడును, మీరు గదుల యందు చెవిలో చెప్పుకొనునది మిద్దెల మీద చాటింపబడును."

"గూఢమైన ప్రతి అంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చును."

**నిజముగా... న్యాయతీర్పు దినము...ఎంతో గొప్పగా ఉండును !!**

ఎలాంటి దినముగా వుండునో ఊహించి చూడండి. ప్రతి **మనుష్యుని, కుటుంబ, దేశ రహస్య** తప్పిదము వెల్లడియగుట ఎలాగుండును.

**యేసుప్రభువు యొక్క విమోచన క్రయధనమును గూర్చిన** మరొక వాక్యమును ఇక్కడ చదువుచున్నాము.

## గలతీ 4 : 4,5

"అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను ఆయన స్త్రీ యందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను."

ఔను, యేసుప్రభువు **యూదునిగాను, ధర్మశాస్త్రమునకు లోబడినవాడుగాను పుట్టెను.**

నిజానికి ఆయన **ఒక్కడే** పరిపూర్ణముగా దానిని నెరవేర్చి **తత్ఫలితముగా బహుమానమును పొందుకొనెను.**

ఈ విషయము క్రింది వాక్యము ద్వారా చదువగలము.

## లేవీయకాండము 18 : 5, గతీ 3 : 11

"మీరు నా కట్టడను నా విధులను ఆచరింపవలెను. వాటిని గైకొనువారు వాటివలన బ్రదుకును, నేను యెహోవాను."

“ధర్మశాస్త్రము చేత ఎవడును దేవుని యెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా – నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును.”



**ఔను, ఇవ్వబడిన నిత్యజీవము కొరకు మానవులు అధికారము పొందియున్నారు.**

తద్వారా ఆయన నెరవేర్చిన దానిని గూర్చి చదువుదాం–

**యోహాను 6 : 51**

**“పరలోకము నుండి దిగివచ్చిన జీవాహారమును నేనే. ఎవడైనను ఈ ఆహారము భుజించితే వాడెల్లప్పుడును జీవించును మరియు నేనిచ్చు ఆహారము లోకమునకు జీవము కొరకైన నా శరీరమే అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను.”**

ఔను, మానవ హక్కు కోసం లేక లోకము యొక్క జీవము కొరకు తన హక్కులను బలిగా(శరీరమును) అర్పించెను.

**“లోకమునకు జీవము కొరకు”**

ఇలాగున ఆయన యొక్క **విమోచన క్రయధనమును** గూర్చి చదువుదము–

**1 తిమోతి 2 : 5,6**

**“దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే. ఆయన క్రీస్తు యేసు అను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను. దీనిని గూర్చిన సాక్ష్యము యుక్తకాలమున ఇయ్యబడును.”**

ఔను, యేసు తనను **ఎన్నడు** పరలోకమందు **ఆత్మ స్థితిలో** బలిగా అర్పించక, తన్ను **శారీరక లేక మానవ స్థితిలోనే**, అనగా **నరునిగా** ఈ లోకమునకు వచ్చి తన్ను బలిగా అర్పించెను.

**ఉదాహరణకు, రెండు ఇళ్లు** వున్న ఒకరు, ఒక ఇంటిని అమ్మివేస్తే, మరల అందులో కాపురముండలేడు, **అలాగే యేసు, రెండు జీవ హక్కు** కలిగియుండెను.

ఒకటి భూమియందు **నరునిగా జీవించే హక్కు, రెండవది పరలోకమందు ఆత్మీయస్థితిలో జీవించే హక్కు** కలిగియుండెను.

ఆయన తాను **భూలోకములో జీవించే హక్కును** పూర్తిగా బలిగా అర్పించెను.

కాబట్టి **ఇంకను** యేసు భూలోక నరుడు కాదు కాని, పరలోకవాసియై **ఆత్మీయ శరీరములో** వున్నాడు. క్రింది వాక్యము చదివితే అర్థమౌతుంది.

**1 పేతురు 3 :18**

**"ఏలయనగా నరులను దేవుని యొద్దకు తెచ్చుటకు, అనీతిమంతు కొరకు నీతిమంతుడైన క్రీస్తు శరీర విషయములో చంపబడియు, ఆత్మవిషయములో బ్రదికింపబడి, పాపము విషయమై ఒక్కసారే శ్రమపడెను."**

ఇలాగున, మన ప్రభువైన యేసుక్రీస్తు ఆత్మానుసారమైన జీవిగా వున్నాడు. ఆయన **విమోచన క్రయధనముగా** తన పరిపూర్ణ శరీరమును మరియు తన **జీవితపు హక్కులను** ఆదాము కొరకు విమోచన క్రయధనముగా సమర్పించుకొనెను. **(2 కొరింథీ. 5 :16)**

కాబటి లోకము **ఇకపై** తన్ను శరీరానుసారముగా **యెరుగదని** చెప్పియున్నాడు.

దీనిని గూర్చి క్రింది వాక్యములో స్పష్టముగా తెలుసుకుందాం–

**యోహాను 14 : 18,19**

**"కొంతకాలమైన తర్వాత <u>లోకము నన్ను మరి ఎన్నడును చూడదు</u>, అయితే మీరు నన్ను చూతురు, నేను జీవించుచున్నాను గనుక మీరును జీవింతురు."**

**చూశారా ! ఎంత స్పష్టముగా చెప్పబడియున్నది.**

ఆకరిగా యేసుప్రభువు తన్ను **క్రయధనముగా** సమర్పించు కొన్న మరొక రూపమును చూద్దాం.

**యెషయా 53 : 10**

**"అతడు తన్నుతానే అపరాధ పరిహారార్థబలిచేయగా అతని సంతానము చూచును, అతడు దీర్ఘాయుష్మంతుడగును..."**

**ఈ వాక్యభావమేమి ?**

ఇది **యేసుప్రభువు సంతతిని** గూర్చి చెప్పబడిన మాట !

ఔను! **యేసు ఒకవేళ వివాహము చేసుకొని**, అలా చేసియున్నను హెబ్రీ 13 : 4 ప్రకారము అది పాపము కాదు.

యేసు ప్రభువు మగ్దలేనే మరియను వివాహము చేసుకొనినట్లు పేర్కొను ఒక **కల్పన కావ్యము**, అనేక ప్రచురలు ముద్రింపబడినది,

అ పుస్తకము పేరు–

**"డా విన్సీ కోడ్ (THE DA VINCI CODE)"**

**ఇది నిజమా?**

యేసు వివాహం చేసుకోవచ్చు!
**ఇది తప్పు కాదు!**

అయితే, ఒక ముఖ్యమైన **సంగతిని పరిశీలించాలి**–

**ఆలాగు ఆయన వివాహము చేసుకొనిన యెడల పరిపూర్ణమైన మనుష్య సంతతిని ఆరంభించి ఉండవచ్చును.**

(జీవము మరియు దాని స్వభావం తండ్రి నుండి వస్తుంది కాని **తల్లి నుండి కాదు**, మీరు ఎవరైనా **వైద్యుడిని** అడగి తెలుసుకోండి)

అయితే ఆయన అలా ఎన్నుకొనక, ఆదాము యొక్క పూర్తి **సంతతిని** తనదిగా చేసుకొని దానికి పునరుత్థానమున **"నిత్యుడగు తండ్రియాయెను"**.

దానినే **యెషయా 53:10వ** వాక్యములో కూడా వ్రాయబడియున్నది..

**"అతని సంతానము చూచును"**

# నిజముగా....ఎంత గొప్ప రక్షకుడు !


మన కోసం ఎంత గొప్ప రక్షకుడిని దేవుడను గ్రహించెను.
త్వరలో భూమి ఆయన మహిమతో **నిండుకొనును.**


**ఫిలిప్పీ 2 : 9 - 11**

**"అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమిమీద ఉన్నవారిలో గాని భూమిక్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లు దేవుడాయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను."**

ఔను, తగిన కాలమందు **మృతులు పునరుత్థానము ద్వారా లేపబడి,** ఈ గొప్ప సత్యముచే ఉపదేశించబడినవారై **అందరూ** ప్రభువైన యేసు క్రీస్తు యొక్క **గొప్ప ప్రేమ** మరియు ఆయన **బలియాగము** నిమిత్తము ఆయనను స్తుతించి, ఆయన పరిశుద్ధ నామమును సేవించెదరు.

----**ఆమెన్**-----






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in